RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో కీలక ఘట్టం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 1:- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఏప్రిల్ 2న తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ తెలిపారు. హైదరాబాద్ ఎస్టేట్ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రజలకు వివరించడం ఈ సమావేశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ గ్రామసభలకు సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని తెలిపారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలు, సమస్యలు, సూచనలు తెలియజేయాలని కోరారు. గ్రామసభల ద్వారా గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడమే కాకుండా, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచడం, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు చర్చలు జరపడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాల సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిజెపి నాయకుడు అందెల శ్రీరాములు నివాసానికి త్రిపుర గవర్నర్ రాక



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 1:-రంగారెడ్డి జిల్లా మహేశ్వరం:- త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి తన పర్యటనలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి గవర్నర్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, శ్రీరాములు మధ్య కొద్దిసేపు స్నేహపూర్వకంగా చర్చలు జరిగాయి. తర్వాత ఆయన అక్కడే భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనర్ గంగాపురం వెంకట్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, వీరన్నగారి ధీరజ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా మీడియా కన్వీనర్ మల్లారెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే వివిధ స్థాయి నాయకులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు మరియు ఇతర మోర్చా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కే.కే.ఓ.సీపీ కార్మికులకు మజ్జిగ పంపిణీ ప్రారంభించిన మందమర్రి జీ.ఎం రాధాకృష్ణ



హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల :మంచిర్యాల జిల్లా మందమర్రి పెరుగుతున్న ఎండల దృష్ట్యా కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, మందమర్రి ఏరియాలోని కేకేఓసీపీ ప్రాజెక్టులో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని జనరల్ మేనేజర్ రాధాకృష్ణ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ కే కే ఓసీపీ సాధించిన అద్భుతమైన విజయాలను కొనియాడారు. గత మార్చి 31, 2026 నాడు కేకేఓసీపీ ఏకంగా 10,909.44 టన్నుల బొగ్గును రవాణా డిస్పాచ్ చేసి సరికొత్త రికార్డు సృష్టించింది.ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి ఇదే అత్యధిక ఒక్కరోజు డిస్పాచ్‌గా నమోదు కావడం విశేషమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా మొత్తం ఉత్పత్తి పురోగతిలో కేకే ఓసీపీ కీలక పాత్ర పోషిస్తోందని, ఇక్కడి పనితీరు సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మార్చి నెలలో సాధించిన ఈ భారీ విజయం కేవలం ఉద్యో గుల క్రమశిక్షణ, నిబద్ధత మరియు సమిష్టి కృషి వల్లే సాధ్యమైంది.

ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరిన్ని లక్ష్యాలను చేరుకోవాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.ఎం తో పాటు ఎం. మల్లయ్య (ప్రాజెక్ట్ ఆఫీసర్), ఎన్. వెంకట వంశీధర్ (ప్రాజెక్ట్ ఇంజనీర్), ఎస్. రమేష్ (సీఎ ఒఎఐ మందమర్రి అధ్యక్షుడు), రాజేష్ కుమార్ యాదవ్ (ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్ర టరీ), కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి) :మద్దిరాల మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా లయన్స్ క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావు సహకారంతో చిరు వ్యాపారస్తులకు నీడ కోసం మద్దిరాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దిరాల మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ దుగ్యాల రవీందర్ రావు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం తమ వంతు సహాయ సహకారాలు చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ రేసు వెంకన్న కార్యదర్శి,లయన్ బేడిదా వెంకన్న కోశాధికారి, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, న్యాయవాది జిలకర చంద్రమౌళి, భగవాన్ డైరెక్టర్ లయన్ డైరెక్టర్ బానోతు భగవాన్ తల్లాడ శ్రీనివాస్ సెయింట్ పీటర్ స్కూల్ డైరెక్టర్ లయన్ మలయప్పన్ రాజా , దుగ్యాల శేషగిరిరావు, తోణుకునూరు అశోక్, ఉపాధ్యక్షులు కాటూరి లింగారెడ్డి బద్దం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాచారం బీజేపీ శిబిరం, ఎన్నికల దిశగా కార్యాచరణకు నూతన ఊపు

- బూత్ స్థాయి బలోపేతమే విజయానికి మార్గం : బీజేపీ నాయకుల పిలుపు






(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 1:-యాచారం మండలంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, కార్యపద్ధతులు, బూత్ స్థాయి నిర్మాణం, సభ్యత్వ విస్తరణ, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మార్పు తప్పనిసరి అవుతుందని, బీజేపీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని అన్నారు. ప్రస్తుత పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో పార్టీపై విశ్వాసం మరింత బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తరించాలని, బూత్ స్థాయిలో పటిష్ట నిర్మాణం ఏర్పడితేనే ఎన్నికల్లో విజయాన్ని సాధించగలమని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పార్టీ శక్తిని పెంచడంలో కీలకమని తెలిపారు. కార్యకర్తలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అంజయ్య యాదవ్, పాపయ్య గౌడ్, రవీందర్, జగదీష్, రాజు, పురుషోత్తం, పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ శిబిరం ద్వారా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమిష్టిగా కృషి చేస్తే విజయం సాధ్యం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ముగింపులో మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ, శిబిరం విజయ వంతానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలి పారు. యా చారం ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసి, రాష్ట్రంలో విజయానికి తమ వంతు పాత్ర పోషిస్తామని స్పష్టం చేశారు.

# నిరుద్యోగుల కోసం జాగృతి పోరాట హెచ్చరిక

- ఉద్యోగాలపై అడ్డంకులుగా జీవోలు ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు






(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 1:-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన సమయంలో వివిధ జీవోల ద్వారా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా డిగ్రీ లెక్చరర్ల నియామకాలలో జీవో నంబర్ 4 ద్వారా అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.

డీఎస్సీ, గ్రూప్స్, పోలీసు, గురుకుల నియామకాలలో కూడా వరుసగా జీవో నంబర్ 104, 29, 46, 81లు అడ్డుగా మారాయని, ప్రతి నోటిఫికేషన్‌కు ఒక జీవోను ఉపయోగించి నిరుద్యోగులను నిరుత్సాహపరుస్తున్నారని విమర్శించారు. హైయర్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీకి 25 మార్కుల వెయిటేజ్, ఇంటర్వ్యూలకు అదనపు మార్కులు ఇవ్వడం వంటి నిర్ణయాలు కొందరికి అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు.

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారి భవిష్యత్ అనిశ్చితిలో పడిందని తెలిపారు. ఇక రేషన్ కార్డుల విషయంలో కూడా ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆమె విమర్శించారు. కొత్త కార్డులు ఇవ్వడం కంటే ఉన్నవాటిని తొలగించే చర్యలు చేపడుతున్నారని, ఇది పేదలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. తక్షణమే అన్ని వివాదాస్పద జీవోలను సమీక్షించి రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కవిత స్పష్టం చేశారు.

# అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తించే బిల్లుకు పార్లమెంటులో లభించిన మద్దతును స్వాగతిస్తున్నాశీ

- రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట వరప్రసాద్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి కాకినాడ : అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తించే బిల్లుకు పార్లమెంటులో లభించిన మద్దతును స్వాగతిస్తూ, ప్రజా హక్కులు--రైతుల న్యాయం సామాజిక సమానత్వం దృష్ట్యా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు క్రింది సమగ్ర ప్రశ్నలను వినయపూర్వకంగా ఉంచుతున్నాముఅని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్ )రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ అన్నారు.పార్లమెంటులో బిల్లుకు మద్దతుగా మాట్లాడిన పార్టీలు భారతీయ జనతా పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ .రైతుల న్యాయం ఽ భూసేకరణ హామీలుభూములు ఇచ్చిన అమరావతి రైతులకు గత ఒప్పందాల ప్రకారం ప్లాట్లు, రిటర్నులు, వార్షిక ఆర్థిక సహాయం ఎప్పటిలోపు పూర్తి చేస్తారు అని ప్రశ్నించారు. సి ఆర్ డి ఎ ఒప్పందాల అమలుపై అధికారిక టైమ్‌లైన్ ప్రకటిస్తారా?రైతు కుటుంబాల్లో మహిళల పేర్లపై హక్కుల నమోదు పూర్తయ్యిందా అని ప్రశ్నించారు ఆర్థిక ప్రణాళిక ఽ నిధులు రాజధాని నిర్మాణానికి కేంద్రం--రాష్ట్రం కలిపి విడుదల చేసే నిధుల స్పష్టమైన ఫైనాన్షియల్ రోడ్డు మ్యాప్ ఏమిటి?

ఆగిపోయిన మౌలిక వసతుల పనులు (రోడ్లు, డ్రైనేజీ, భవనాలు) పునఃప్రారంభ తేదీలు చెప్పాలన్నారు.టెండర్లు, కాంట్రాక్టుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతారా? సామాజిక న్యాయం ఽ దళిత--బహుజన హక్కులుభూసేకరణకు గురైన దళిత--బహుజన కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తారా?రాజధాని అభివృద్ధిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఉపాధి రిజర్వేషన్లు కల్పిస్తారా?స్థానిక యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారా అని, మౌలిక వసతులు ఽ పర్యావరణ పరిరక్షణవరద నియంత్రణ, గ్రీన్ సిటీ ప్రమాణాలు, పర్యావరణ రక్షణపై ఏ చర్యలు?

పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రజా రవాణా వంటి సామాజిక మౌలిక వసతుల ప్రణాళిక ఏమిటి?పారదర్శకత ఽ ప్రజా భాగస్వామ్యంస్వతంత్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తారా?

ప్రతి నెలా పురోగతి నివేదిక ప్రజలకు విడుదల చేస్తారా?

ప్రజల అభిప్రాయాలను సేకరించే పబ్లిక్ హియరింగ్స్ నిర్వహిస్తారా అని వీటిపై ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. రాజకీయ బాధ్యతఅమరావతి అంశాన్ని సంవత్సరాల పాటు అనిశ్చితిలో ఉంచిన నిర్ణయాలపై బాధ్యత ఎవరు వహిస్తారు? పార్లమెంటులో బిల్లుకు వ్యతిరేకంగా నిలిచిన వైఎస్ఆర్సిపి అమరావతి రైతులకు క్షమాపణ చెప్పాలనుకుంటుందా? మా అభిప్రాయం:అమరావతి నిర్మాణం కేవలం భవనాల ప్రాజెక్టు కాదు --- ఇది రైతుల విశ్వాసం, ప్రజల గౌరవం, రాజ్యాంగబద్ధ న్యా యం. పార్లమెంటులో మద్దతుగా నిలిచిన పార్టీలను అభినందిస్తూ, వ్యతిరేక వైఖరి ప్రదర్శించిన వారు ప్రజలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి అని డాక్టర్ వరప్రసాద్ డిమాండ్ చేశారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ






ఆధ్వర్యంలో ఘనంగా, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జన్మదిన వేడుకలు మహానగరంలో షెడ్యూలు కులాల శాఖ,మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారువ్యవస్థాపక అధ్యక్షులుఉత్సవాల కమిటీ మాజీ చైర్మన్ ,ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను మాల మాదిగ సీనియర్ కుల సంఘాలు నేతలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అంతకుముందు ఎల్బి నగర్ ఉప్పల్ చౌరస్తా ప్రాంతాల్లో దళిత వాడల నాయకులు వారి వారి డివిజన్లలో,అన్నదానం కార్యక్రమన్ని చేపట్టారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహనీయుల ఉత్సవాల జయంతి వేడుకలను
ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలంతా మెచ్చేలా
భారత మాజీ ఉప ,ప్రధాని డాక్టర్ ,బాబు జగ్జీవన్
భారతరత్న రాజ్యాంగ నిర్మాత డా,,బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుల ఉత్సవాలకు దళిత సంఘాల నేతలు
మహనీయుల ఉత్సవాల పండుగకు పూర్వ వైభవం తెచ్చే విధంగాజయంతి ఉత్సవాలను జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున దళిత సంఘాల నేతలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన
ప్రభుత్వం ఎప్పుడు మద్దతుగా ఉంటుందని
బలమైన భరోసను ఎస్సీ వర్గాల నేతలకు అందించారు షెడ్యూల్ కులాల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్,,, తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీగా అన్ని కులాలకు అండగా నిలుస్తూ ప్రజల వద్దకే నేరుగా ప్రజాపాలన ప్రజా సంక్షేమాలను ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో ప్రజా ఆదరణ రోజురోజుకు అభివృద్ధి చెందుతూ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీల కులాలకు రావలసినటువంటి పథకాలను అర్హులైన వారికే ప్రజా ప్రభుత్వం అనేకమంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పట్టాలను అందించి పేద ప్రజలు కలలుగన్న ఇందిరమ్మ రాజ్యాన్ని
ప్రజల్లో తీసుకొచ్చి అహర్నిశలు శ్రమించి అనగారిన ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల సారాంశంలో షెడ్యూల్ కులాల శాఖ మంత్రి వర్యులుగాప్రజా పాలనలో ప్రజలకు పరిపూర్ణమైన ప్రజా పదంలో ప్రజా పాలనతో ముందు వరుసలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా
షెడ్యూల్ కులాల కోసంనీతి నిజాయితీగా పనిచేసుకుంటూ ప్రజాపాలనలో ప్రజలతో మమేకమై ప్రజల ఆదరణ పొందుతున్న మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజాపాలనలో ప్రత్యక్షమని మీడియాతో కొనియాడారు టి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజ్ మాదిగ,
తెలంగాణ ,మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను
కనక రాజు మాదిగ ,ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి
తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జయంతి ఉత్సవాల కమిటీ 2026 కో,చైర్మన్ణ ,సుదర్శన్ బాబుజాతీయ మాల మహానాడు
గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జయంతి ఉత్సవాల కమిటీ 2026 కో చైర్మన్డాక్టర్, అల్లి బిల్లి మహేందర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్ మాదిగ ,ఆల్ ఇండియా ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ తాలూకా అనిల్
ఎస్సీ ఆర్ పి ఎస్ టి జి గుంటి విజయ్ బాబు నగర అధ్యక్షులు ,రాపాక అశోక్ అధ్యక్షులు సనత్ నగర్ ఎస్ సి ఆర్ పి ఎస్ టి జిబన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షులు దేశపాక గోవర్ధన్
సీనియర్ దళిత నాయకులు శివకుమార్ ,ఎస్ సి ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు తూర్పు,కార్తీక్ ,తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘంహైదరాబాద్ ప్రధాన కార్యదర్శి
పదమర్రి కోమల దేవి,బహుజన సమాజ్ పార్టీ
సూర్యాపేట జిల్లా నాయకులువీరబోయిన రాజేష్ యాదవ్,
దళిత బహుజన స్టూడెంట్ అసోసియేషన్ ఉస్మానియా యూనివర్సిటీ ఐదీూ,స్టేట్ మీడియా ఇంచార్జ్
రమేష్ దారమళ్ళ, దళిత బహుజన కుల సంఘాల మేధావులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మహా హైదరాబాద్ నగర నాయకులు
తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల శాఖ మంత్రివర్యులు అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకల్లో పలువురు సామాజిక సంఘకర్తలు పాల్గొన్నారు....

## మహేశ్వరంలో జిమ్ సెంటర్ ను ప్రారంభించిన : సబితా ఇంద్రారెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్, మహేశ్వరం : మహేశ్వరం మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ బిల్డింగ్ 2వ అంతస్తులో సీతారాం నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్రం ది రియల్ జిమ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి, సీతారాం నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా యువతకు ఆరోగ్యంగా ఉండాలి ప్రతి ఒక్కరూ జిమ్ కు వచ్చి, ఉదయం సాయంత్రం జిమ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో
ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఆర్థిక సహాయం అందజేత



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల( ప్రతినిధి ) : మండల కేంద్రంలోనిపోలమల్ల గ్రామ పరిధిలోని మట్టి పెల్లి సోమయ్య రెండవ కుమారుడు మట్టిపల్లి సురేష్ మరణించడం జరిగినది అట్టి విషయం తెలుసుకున్న పోలుమల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూతం లింగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు అందరూ కలిసి అ కుటుంబానికి 32500 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నోముల గ్రామంలో బీజేపీ శక్తివంతమైన కమిటీ ఏర్పాటు

**- అభివృద్ధి లక్ష్యంగా కొత్త నాయకత్వం**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 1:-నోముల గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ను మరింత బలోపేతం చేసే దిశగా నూతన గ్రామ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ స్థాయి నాయకత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా యం పల్లా రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాచకొండ సుధాకర్ చారి, ప్రధాన కార్యదర్శిగా దండు రమేష్ గౌడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీరితో పాటు గ్రామంలోని పలువురు కార్యకర్తలను కమిటీ సభ్యులుగా ఎంపిక చేసి, పార్టీకి బలమైన బేస్‌ను నిర్మించారు.



నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించి, ప్రజలకు చేరువ కావడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటి లబ్ధిని అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన చూపిస్తున్న అభివృద్ధి మార్గాన్ని అనుసరిస్తూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు యువతను ఆకర్షించడం, గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కరించడం, ప్రతి కుటుంబానికి చేరువ కావడం వంటి లక్ష్యాలతో ఈ కమిటీ పనిచేస్తుందని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## పెట్టుబడుల పేరిట రూ.30 కోట్ల మోసం

**- ముగ్గురు వ్యక్తుల అరెస్టు**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్: ప్రతినిధి :నెలకు భారీ వడ్డీ ఆశ చూపిస్తూ పెట్టుబడిదారులను వలలో వేసి కోట్ల రూపాయలు కాజేసిన మోసగాళ్లను నాగోల్ పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. సుమారు 290 మంది నుంచి రూ.30 కోట్ల వరకు వసూలు చేసి మోసానికి పాల్పడిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ ఆర్థిక మోసానికి పాల్పడిన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జాన్ తెలిపిన వివరాల ప్రకారం, బండ్లగూడ ఆనంద్ నగర్‌కు చెందిన కిచ్చ వీరభద్రరావు (51) తన భార్య రాజ్యలక్ష్మి, సహాయకుడు వెంకట దుర్గాప్రసాద్‌తో కలిసి నాగోల్ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, రోడ్ నెంబర్ 13లో 2024 జూన్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని "వీరభద్ర




ట్రేడింగ్" పేరుతో కార్యాలయం ప్రారంభించారు.
ఈ సంస్థలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన వారికి నెలకు రూ.10 వేల చొప్పున వడ్డీ చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ క్రమంలో సుమారు 290 మంది వినియోగదారులు రూ.30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు.
మొదట్లో కొంతమందికి వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కల్పించిన నిందితులు, 2025 మే నెలలో గుర్గాంలో వీరభద్రరావుపై సైబర్ క్రైమ్ కేసు నమోదు కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. అప్పుల భారంతో రూ.30 కోట్లలో రూ.15 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించి, మిగతా రూ.15 కోట్ల చెల్లింపులను నిలిపివేశారు.
దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.
ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జాన్ మాట్లాడుతూ, అధిక లాభాల ఆశకు లోనవకుండా పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు..

## ఎల్.బి.నగర్‌లో భక్తి జోష్, హనుమాన్ శోభాయాత్రకు భారీ ఏర్పాట్లు

**- భజరంగబలి నినాదాలతో రేపు నగరం మార్మోగనుంది, బైక్ ర్యాలీతో శోభాయాత్రకు శ్రీకారం**
**- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 1:-ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో భక్తి ఉత్సాహం ఉప్పొంగుతోంది. ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర ఈ ఏడాది కూడా మరింత ఘనంగా జరగనుంది. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ మహోత్సవానికి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు.
ఏప్రిల్ 2న సాయంత్రం 5 గంటలకు బి.ఎన్.రెడ్డి నగర్ చౌరస్తా నుండి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్ర, సాహెబ్ నగర్‌లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం వరకు భక్తి వాతావరణంలో కొనసాగనుంది. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు, కాలనీల ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా పిలుపునిచ్చారు. ఇక మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ప్రత్యేక ఆకర్షణగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి. నాయకత్వంలో సాయంత్రం 4 గంటలకు సౌత్ ఎండ్ పార్క్ హనుమాన్ దేవాలయం నుంచి బయలుదేరే ఈ ర్యాలీ, కార్యసిద్ధి హనుమాన్ దేవాలయం, సహారా ఎస్టేట్స్, ఎం.ఈ రెడ్డి గార్డెన్స్, పనామా చౌరస్తా, వనస్థలిపురం రెడ్ ట్యాంక్ మార్గం గుండా బి.ఎన్.రెడ్డి చౌరస్తాకు చేరుకుని ప్రధాన శోభాయాత్రలో విలీనమవుతుంది.
ఈ కార్యక్రమం భక్తి, శక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. హిందూ బంధువులు, మహిళలు, యువత, కాలనీ సంక్షేమ సంఘాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. "జై శ్రీరామ్... జై భజరంగబలి" నినాదాలతో నగరం మార్మోగేలా భక్తులు సిద్ధమవుతున్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యా యులు



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి ) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కవిత ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ బడిలో చేరాలని నాణ్యమైన విద్యను అందిస్తూ నైపుణ్యం గల ఉపాధ్యాయులచే ఆంగ్ల బోధన ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ గణితం పై పట్టు సాధిస్తూ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో క్రీడాలతో పాటు సైన్స్ లేబరేటరీ అత్యధిక పరికరాలతో కలిగిన అనుభవంతో కూడిన ఉపాధ్యాయులచే విద్యను అందించడం జరుగుతున్నది కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం విష్ణుకుమార్ శంకర్,
మాధవి,వంశీ హై స్కూల్
ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఇందిరా
రాజేశ్వరి కరుణాకర్ సురేష్
జ్యోతి మరియు విద్యార్థులు
తదితరులు పాల్గొన్నారు

